ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 11-06-2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉగ్రవాదం పట్ల భారత్ వైఖరిని అఖిలపక్ష పార్లమెంటరీ బృందాలు ప్రపంచానికి తెలియచెప్పిన పద్ధతి తనకెంతో గర్వం కలిగించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. 2029 నాటికి 3 లక్షల కోట్ల రూపాయల రక్షణ ఉత్పత్తి జరపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చెప్పారు.
3. దేశంలో వరదల నిర్వహణకు అంతరిక్ష పరిజ్ఞానాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిన్న ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో చెప్పారు.
4. హాంగ్ కాంగ్ లో Kowloon లో జరుగుతున్న ఏఎఫ్సి ఏషియన్ కప్ క్వాలిఫైయర్ ఫుట్ బాల్ మ్యాచ్ లో భారత సీనియర్ పురుషుల ఫుట్ బాల్ జట్టు హాంకాంగ్ చేతిలో 0-1 గోల్స్ తేడాతో ఓడిపోయింది. 2027 ఆసియా కప్పు పోటీకి అర్హత సంపాదించే అవకాశం కోల్పోయింది.

----------------

**MON PM- DELEGATION MEET**: ఉగ్రవాదం పట్ల భారత్ వైఖరిని అఖిలపక్ష పార్లమెంటరీ బృందాలు ప్రపంచానికి తెలియచెప్పిన పద్ధతి తనకెంతో గర్వం కలిగించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పెహెల్గా దాడి అనంతరం ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి కల అవసరం ఆపరేషన్ సింధూరం గురించి వారు వివరించాలని మోడీ చెప్పారు. 33 దేశాలకు గత కొద్ది వారాలుగా పర్యటించి భారత్ వైఖరి గురించి తెలియ చెప్పిన బహుళపక్ష పార్లమెంటరీ ప్రతినిధి బృందాలను ప్రధానమంత్రి నిన్న కలుసుకున్నారు శాంతికి

మన దేశం కట్టుబడి ఉందన్న విషయాన్ని భారత్ గళాన్ని వినిపించడంలో వారు ఎంతో కీలకపాత్ర పోషించాలని ఆయన అన్నారు ఈ పార్లమెంటరీ పార్టీ సభ్యులు తమ అనుభవాలను ప్రధానమంత్రితో పంచుకున్నారు.అమెరికాకి వెళ్లిన ప్రతినిధి బృందానికి నేతృత్వం వహించిన కాంగ్రెస్ ఎంపీ శశిధరూర్ దేశ సేవకు తమకు అవకాశం ఇచ్చినందుకు ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.

---------- **బైట్ శశిథరూర్** --------

శివసేన సభ్యుడు శ్రీకాంత్ షిండే కూడా ఉగ్రవాదంపై భారత జరుపుతున్న పోరాటానికి మిత్ర దేశాలు పూర్తిగా మద్దతు ప్రకటించాయని ఆయన చెప్పారు ఇది ఇలా ఉండగా విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ ఇప్పటికే పార్లమెంటరీ వేత్తలు మాజీ దౌత్యవేత్తలతో కూడిన ప్రతినిధి బృందాలను కలుసుకున్నారు అధికార కూటమికి చెందిన నలుగురు ఎంపీలు ప్రతిపక్ష పార్టీలకు చెందిన ముగ్గురు ఎంపీలు ఈ ప్రతినిధి బృందాలకు నేతృత్వం వహించారు.

**NSD**

------------------

**REV.RAJNATH SINGH-DEFENCE PRODUCTION:** 2029 నాటికి 3 లక్షల కోట్ల రూపాయల రక్షణ ఉత్పత్తి జరపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చెప్పారు. ఉత్తరాఖండ్లోని డెహ్రాడూన్ లో జాతీయ భద్రత ఉగ్రవాదం అనే శీర్షికతో జరిగిన ఒక సదస్సులో మాట్లాడుతూ ఆయన ఆ సమయానికి మన దేశంలో ఎగుమతులు 50 వేల కోట్ల రూపాయలకు చేరుకుంటాయని చెప్పారు. 2014లో వార్షికంగా 40 వేల కోట్ల రూపాయలు ఉన్న రక్షణ ఉత్పత్తి ఈనాడు రికార్డు స్థాయిలో లక్ష 30 వేల కోట్ల రూపాయలు దాటిపోయిందని ఆయన చెప్పారు. ఈ ఏడాది 1,75 వేల కోట్ల రూపాయల మేరకు రక్షణ ఉత్పత్తి జరపాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుందని చెప్పారు.

-------- **బైట్ రాజ్ నాథ్ సింగ్** --------

రక్షణ ఎగుమతులు 2024-25 ఆర్థిక సంవత్సరంలో 2362 కోట్లకు చేరుకున్నాయని మేడ్ ఇన్ ఇండియా రక్షణ ఉత్పత్తులు దాదాపు 100 దేశాలకు ఎగుమతి చేస్తున్నామని రాజ్ నాథ్ సింగ్ చెప్పారు. ఆత్మ నిర్భర భారత్లో ఒక పటిష్టమైన మూల స్తంభంగా రక్షణ రంగం ఆవిర్భవించిందని ఆపరేషన్ సింధూర్లో ఉపయోగించిన ఆయుధాలు వేదికలు భారత్ లో తయారైనవేనని ఆయన చెప్పారు భారత్ ఈనాడు తన సరిహద్దులను కాపాడుకోవడమే కాక వ్యూహాత్మకంగా, ఆర్థికంగా, సాంకేతికంగా, పటిష్టమైన ఒక వ్యవస్థను ఏర్పాటు చేస్తుందని రాజ్ నాథ్ సింగ్ చెప్పారు.

**NSD**

------------------

**PM-TEXTILE:** సాంకేతికపరమైన ఉపయోగాలకు ఉత్పత్తి చేసే టెక్స్ టైల్ రంగంలో వేగవంతంగా పెరుగుదల సాధిస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పారు. జాతీయ టెక్నికల్ టెక్స్ టైల్ మిషన్ ఉత్పత్తిలో ఉత్పాదకతతో ముడిపెట్టిన ప్రోత్సాహక పథకం ద్వారా పెరుగుదల సాధిస్తున్నామని ఆయన చెప్పారు. టెక్స్ టైల్ మంత్రి గిరిరాజ్ సింగ్ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ కి స్పందిస్తూ ప్రధానమంత్రి ఈ చర్యల వల్ల దేశీయ తయారీ సృజనాత్మకత పెరుగుతున్నాయనీ, సాంకేతిక ఉపయోగాల కోసం ఉత్పత్తి చేసే టెక్నికల్ టెక్స్టైల్స్ రంగంలో భారత్ బౌగోళిక నాయకత్వ పాత్ర పోషించే అవకాశం ఉందని ఆయన చెప్పారు.

**NSD**

-----------------

**REV. EVE JAISHANKAR - INTERVIEW:** సరిహద్దు ఆవల నుంచి ఉగ్రవాదం విషయంలో విదేశాంగ మంత్రి డాక్టర్ శంకర్ మరోసారి పాకిస్తాన్ కు హెచ్చరిక జారీ చేశారు. ఉగ్రవాద దాడులతో తమను రెచ్చగొడితే భారత్, పాకిస్తాన్ లోపల దాడులు జరుపుతుందని

ఆయన హెచ్చరించారు. ఉగ్రవాద సంస్థలు వాటి నాయకత్వంపై చర్య తీసుకుంటామని పెహల్గాం దాడి వంటి అమానుషమైన దాడులు పునరావృతమైతే భారత ప్రతిస్పందిస్తుందని ఆయన హెచ్చరించారు. అమెరికాకి చెందిన ఒక రాజకీయ డిజిటల్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో డాక్టర్ జయశంకర్ పాకిస్తాన్ బాహాటంగా వేలాదిమంది ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి వారిని భారత్ పై విడిచిపెడుతోందని చెప్పారు. డాక్టర్ జయశంకర్ ప్రస్తుతం యూరప్ లో పర్యటిస్తున్నారు

**NSD**

------------------

**SHAH-FLOOD REVIEW:** వరదల నిర్వహణకు సంబంధించి మన సన్నద్ధత సమీక్షించేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా న్యూఢిల్లీలో నిన్న ఒక ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. దేశంలో వరదల ప్రమాదాన్ని దానివల్ల జరిగే నష్టాన్ని తగ్గించేందుకు తీసుకుంటున్న దీర్ఘకాలిక చర్యలను కూడా హోంమంత్రి సమీక్షించారు. గత ఏడాది సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలులో ప్రగతిని కూడా ఆయన సమీక్షించారు. వరద నిర్వహణకు వివిధ సంస్థలు అనుసరిస్తున్న కొత్త సాంకేతిక పరిజ్ఞానాల గురించి చర్చించిన అమిత్ షా వారి నెట్వర్క్ విస్తరణ గురించి సూచనలు చేశారని హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియచేసింది. విపత్తు నిర్వహణ జీరో క్యాజువల్టీ ఒక్క ప్రాణం కూడా నష్టం కాకుండా ఉండే వైఖరి దిశగా ముందుకే సాగుతోందని అంటూ ఆయన జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ రాష్ట్ర సంస్థలతోనూ జిల్లా విపత్తు నిర్వహణ అధికారులతోనూ సమన్వయంతో పనిచేసి తృణమూలస్థాయి వరకు సకాలంలో విపత్తుల గురించిన హెచ్చరికలు చేరుకునేలాగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రాలతో సమన్వయంతో వరదల నిర్వహణ చేపట్టాలని అంటూ అంతరిక్ష పరిజ్ఞానాన్ని కూడా వివిధ కేంద్ర సంస్థలు పూర్తిస్థాయిలో ఉపయోగించి వరద నియంత్రణ నీటి నిర్వహణ సరపాలని సూచించారు పట్టణ ప్రాంతాల్లో

వరదలు పెరిగిపోతున్న సంగతి ప్రస్తావిస్తూ అమిత్ షా నగరాలకు వేరుగా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.

**NSD**

-----------------

**EXCLUSIVE INTRERVIEW-MOS** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో అత్యుత్తమ పనితీరుకు సంబంధించిన రాజకీయాలను ప్రవేశపెట్టారని కేంద్ర రోడ్డు రవాణా హైవేల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్రా అన్నారు. ఆకాశవాణికి ఒక పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూ ఇస్తూ మల్హోత్ర సామాజిక ఆర్థిక వ్యూహాత్మక రంగాల్లో మోదీ ప్రభుత్వం అత్యంత నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సకాల స్పందనతో బాధ్యతాయుతంగా వ్యవహరించి దేశ ప్రజల సంక్షేమం కోసం విదేశాల్లో వారికి అవసరమైన రక్షణ కోసం చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. వ్యాపారంలో వెసులుబాటు సూచిలో భారత్ ర్యాంక్ గణనీయంగా మెరుగుపడిందని మనదేశంలో చేపట్టిన సంస్కరణలు సకారాత్మకమైన విధానాల కారణంగా వివిధ గ్లోబల్ ర్యాంకింగ్ లో మన దేశం స్థానం మరింత మెరుగైందని ఆయన అన్నారు.

**Byte: Harsh Malhotra**

**NSD**

-----------------

**AXIOM MISSION- IAF: REV.** Axiom-4 Mission: భారత వ్యోమగామితో సహా నలుగురు వ్యోమగాములను అంతరిక్షంలోకి తీసుకుని వెళ్లే ప్రతిష్టాత్మక axiom ఫోర్ - AX 4 మిషన్ ఈ సాయంత్రం అమెరికాలోని నాసా కెన్నెడీ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రారంభం కావలసి ఉంది. చారిత్రాత్మకమైన ఈ మిషన్ లో భారత్, అమెరికా, పోలాండ్, హంగరీ దేశాలకు చెందిన నలుగురు వ్యోమగాములను 14 రోజుల శాస్త్రీయ యాత్ర కోసం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి తీసుకువెళ్లనున్నారు. అమెరికా వ్యోమగామి Peggy Whitson మిషన్ కమాండర్

గా వ్యవహరించే ఈ మిషన్ లో భాగంగా మన దేశానికి చెందిన శుభాంశు శుక్లా సభ్యుడిగా ఉన్నారు.

**NSD**

-----------------

**DAY-IMD:** దేశంలో అనేక ప్రాంతాల్లో వేసవి వేడి తీవ్రంగా ఉన్నదని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. వాయువ్య భారత దేశంలో గరిష్ట ఉష్ణోగ్రత 44 డిగ్రీల సెల్సియస్ సాయి దాటిపోవడంతో రేపటి వరకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు.

**NSD**

-----------------

**FOOTBALL-INDIA**: హాంగ్ కాంగ్ లో Kowloon లో జరుగుతున్న ఏఎఫ్సి ఏషియన్ కప్ క్వాలిఫైయర్ ఫుట్బాల్ మ్యాచ్లో భారత సీనియర్ పురుషుల ఫుట్బాల్ జట్టు హాంకాంగ్ చేతిలో 0-1 గోల్స్ తేడాతో ఓడిపోయింది. నాలుగవ నిమిషంలో హాంకాంగ్ కి చెందిన స్టెఫాన్ పేరేరా గోల్ చేయడంతో హాంకాంగ్ విజయం సాధించింది. ఈ పరాజయంతో భారత్ సౌదీ అరేబియాలో 2027 లో జరిగే ఏషియన్ కప్పు పోటీకి అర్హత సాధించే అవకాశం కోల్పోయింది.

**NSD**

-----------------

**MON PM- DELEGATION MEET**: Prime Minister Narendra Modi said that he was proud of the manner in which the multi-party delegations presented India's views in various countries on the need to eradicate the menace of terrorism, following the Pahalgam terror attack and Operation Sindoor.

Prime Minister Modi hosted the members of the multi-party delegations, yesterday comprising parliamentarians and former diplomats, who travelled to 33 world capitals over the past few weeks. In social media post, Mr. Modi said that these representatives played a crucial role in elaborating India’s commitment to peace and the need to eradicate the menace of terrorism. He added that the country is proud of the manner in which they put forward India's voice. Members shared their experience with the prime minister, with the central government having already praised the work of the seven delegations comprising over 50 persons, mostly current MPs. Congress MP Shashi Tharoor, who led the delegation to the Americas, praised the Prime Minister Modi for giving an opportunity in the service of nation. Shiv Sena's Shrikant Shinde also thanked the Prime Minister and said the delegation apprised him of the overwhelming support extended by these friendly nations for India's resolute fight against terrorism and India's unwavering commitment to global peace," Meanwhile, External Affairs Minister S Jaishankar has already met the delegations of former parliamentarians and ex-diplomats and lauded their efforts in conveying India's strong stand against Pakistan-sponsored terrorism. Four delegations were led by MPs of the ruling alliance, including two from the BJP, one from JD(U) and one from Shiv Sena, while three were led by opposition MPs, one each of the Congress, DMK and NCP(SP). BJP's Ravi Shankar Prasad and Baijyant Panda, Congress' Shashi Tharoor, JD(U)'s Sanjay Jha, Shiv Sena's Shrikant Shinde, DMK's Kanimozhi, and NCP (SP)'s Supriya Sule led their delegations to different parts of the world.

**REV.RAJNATH SINGH-DEFENCE PRODUCTION**: Defence Minister

Rajnath Singh said that the government has set a target of 3 lakh crore **rupees** defence production by 2029. Addressing an event on the topic ‘National Security & Terrorism’, organised in Dehradun, Uttarakhand, Mr Rajnath Singh added that the country's exports in the sector will be reached 50,000 crore by that time. The Defence Minister underlined that the annual defence production, which was around 40,000 crore rupees in 2014, has crossed the record figure of 1.30 lakh rupees crore today. He further added that government has set a target of 1.75 lakh crore defence production by this year. The Minister said the defence exports have skyrocketed to 23,622 crore rupees in the financial year 2024-25 and

Made-in-India defence products are being exported to nearly 100 countries. Highlighting the strategy adopted by the government to deal with terrorism and strengthen national security, Mr Singh said the defence sector has emerged as one of the strongest pillars of Aatmanirbhar Bharat and the weapons and platforms used during Operation Sindoor were made in India. He also said today, India is not only protecting its borders, but also creating a system which is making us strategically, economically and technically strong. Defence Minister added that earlier, India was completely dependent on foreign defence equipment, but today India is rapidly becoming self-reliant in defence sector. Talking about the defence capabilities, the Minister said Indian armed forces use state-of-the-art weapons, missiles, tanks , and platforms manufactured within the country. He said indigenous missiles such as Agni, Prithvi and BrahMos stand ready to give a befitting reply to the enemy.

**SHAH- FLOOD PREPAREDNESS**

Union Home Minister Amit Shah chaired a high level meeting in New Delhi to review the preparedness of flood management in the country. In the meeting, Mr Shah reviewed the long-term measures being taken to mitigate the menace of floods in the country and the steps taken on the decisions made in the meeting held last year. In a statement yesterday, the Home Ministry said that Mr Shah discussed the new technologies adopted by all agencies for flood management and expansion of their network in the meeting. Mr Shah also that under the leadership of Prime Minister Narendra Modi, India's Disaster management is moving forward with a Zero Casualty Approach. He directed National Disaster Management Authority (NDMA) to coordinate with the State Disaster Management Authorities (SDMAs) and District Disaster Management Authorities (DDMAs) for ensuring dissemination of Early Warning alerts to the grassroots level. He asked NDMA and NDRF to work towards efficient flood management in full coordination with the states. Mr Shah also emphasized on maximum use of space technology by various central agencies for flood control and water management. Referring to the increasing incidence of flooding in urban areas, Mr Shah directed all central agencies to take necessary, timely action for flood control in these cities and prepare a comprehensive plan for flood management in big cities.

**FOOTBALL-INDIA**

India's senior men's football team lost 0-1 to hosts Hong Kong in a crucial AFC Asian Cup qualifier in Kowloon last evening. Hong Kong's Stefan Pereira scored in injury time in the 94th minute to secure the win. The defeat jeopardises India's chances of qualifying for the 2027 Asian Cup in Saudi Arabia and could see them drop to 133rd in the FIFA rankings.In another Group C action, Singapore beat Bangladesh 2-1 to top the table, while Hong Kong moved into second. With one point, India sits at the bottom, and only the group winner will qualify for the 2027 AFC Asian Cup. India had previously played out a goalless draw against Bangladesh.

**EXCLUSIVE INTRERVIEW-MOS:** Union Minister of State for Road Transport & Highways Harsh Malhotra, has credited Prime Minister Narendra Modi for introducing a politics of performance in the country. In a podcast with Akashvani News, Mr. Malhotra commended the Modi government for taking bold and decisive steps on socio-economic and strategic fronts. Describing the Union government as responsive and responsible, Mr. Malhotra said that it not only looks after the welfare of its citizens within the country but also ensures their protection abroad whenever needed.

**Byte: Harsh Malhotra**

The Minister attributed India’s remarkable improvement in the Ease of Doing Business Index and various other global rankings, to the government's focused reforms and proactive policies. The full podcast will be streaming today on Akashvani's YouTube channel NEWSONAIROFFICIAL and other social media platforms.